శనివారం। తెలంగాణ
7 మార్చి 2026

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నల్లబెల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా
# హేమలత బాధ్యతలు స్వీకారం



**నల్లబెల్లి, మార్చి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి సెక్టర్‌లో ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా కె. హేమలత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ సెక్టర్ సూపర్వైజర్‌గా పనిచేసిన అరుణ బదిలీపై నర్సంపేట సెక్టర్‌కు వెళ్లడంతో, ఆమె స్థానంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హేమలతను నియమించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం హేమలత మాట్లాడుతూ, మహిళలు చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఐసిడిఎస్ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, గర్భిణీలు బాలింతలకు అందించే సేవలు, చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల పనితీరును పర్యవేక్షిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.అదేవిధంగా రుద్రగూడెం సెక్టర్‌కు కూడా అదనపు సూపర్వైజర్‌గా బాధ్యతలు,నిర్వహించనున్నట్లు హేమలత వెల్లడించారు. స్థానిక అంగన్వాడీ సిబ్బంది సహకారంతో సేవలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మహా మృత్యుంజయునిగా
# రాజరాజేశ్వరుడు
### సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు.



**నల్లబెల్లి, మార్చి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా స్వామివారు మహా మృత్యుంజయ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఫాల్గుణ మాస బహుళ తదియ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పెండోట మురళీమోహన్ ఆచారి స్వామివారిని మహా మృత్యుంజయ స్వరూపంగా అలంకరించి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అలాగే బాలా త్రిపుర సుందరి దేవి, పార్వతి మాతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో కొలువుదీరిన ఇతర దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సంకటహర చతుర్థి సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రత్యేక అలంకరణలో మహా మృత్యుంజయ స్వరూపంగా దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలనలో అందరిని
# భాగస్వామ్యులు చేయండి.




**పాలేరు, మార్చి 6( నినాదం):** ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి. ఆదర్శంగా నిలవాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు
కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో కార్యక్రమం.



**నల్లబెల్లి, మార్చి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినులకు పరీక్షల కోసం అవసరమైన ప్యాడ్లు, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పరికిరత్నం మాట్లాడుతూ విద్యార్థినులు విద్యను సాధనంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య వేర్లు చేదుగా ఉన్నప్పటికీ దాని ఫలాలు మధురంగా ఉంటాయని పేర్కొన్నారు.
సమాజంలో గుర్తింపు, గౌరవం పొందాలంటే విద్యే ప్రధాన మార్గమని అన్నారు.విద్యార్థినులు స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేందుకు కష్టపడి చదవాలని సూచించారు. మేధావులు,సంఘ సంస్కర్తలు, విద్యావంతులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావడంతో పాటు సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశా లలో చదువుతున్న పదవ తరగతి 49 మంది విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. విద్యార్థినులు పరీక్షలకు ధైర్యంగా సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత, ఉపాధ్యాయులు సరస్వతి, ప్రియాంక, భూమిక, రమాదేవి, రష్మీ, సరళ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన
## మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం పెగడపెల్లికి చెందిన జాటోత్‌క్రిష్ణానాయక్-రజిత ల కూతురు తేజస్విని -సురేష్ నాయక్ ల వివాహం శుక్రవారంఅంగరంగ వైభవంగా జరుగగా ఈ వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు అజ్మీరా రాజునాయక్‌పాల్గొని నూతన ధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీమంథని ఇంచార్జ్ అందె భాస్కరాచారి, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శిఅజ్మీరా మహేష్ నాయక్, మహాదేవపూర్ మాజీ జడ్పీటీసీ అజ్మీరా ప్రేమలత,అజ్మీరా రమేష్ నాయక్, దారావత్ లింగానాయక్, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్స్, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాటోత్ రాజారాంనాయక్, ప్రేమ్ నగర్ సర్పంచ్ జాటోత్ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు....

## కాగజ్‌నగర్ మిల్లర్..
# రెబ్బెన స్మగ్లర్
## డిఫాల్టర్లకు ఇద్దరి అండ..

సిఎంఆర్ దొంగలకు
ఆశా'కిరణం'

సివిల్ సప్లై సొమ్ముకు గాలం

అంతాతెలిసి ఆట చూస్తున్న
అధికారులు.!

సీఎం ఆదేశాలైనా
అడ్డుకట్టవేసేనా అని చర్చ

సివిల్ సప్లై శాఖలో ధాన్యం బాకీలున్న మిల్లర్లంతా నాలుగురోజుల్లో ప్రభుత్వానికి చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం డిఫాల్టర్లకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.అలా చెల్లించని యెడల క్రిమినల్ కేసులతో పాటు పిడీయాక్టులు సైతం నమోదు చేస్తామని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఎంఆర్ లు బాకీ ఉన్న మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇలా ఉంటే ఇందులో ఓ కొత్త ట్విస్టు తెరపైకి వస్తోంది.అవగాహన లేకనో అధికార వర్గాలు చెప్పకనో గానీ ఇందులోని అసలు దొంగలగురించి సీఎం ప్రస్థావించలేదు. నిత్యం పెద్దమొత్తంలో రైస్ స్మగ్లింగ్ కు పాల్పడుతూ కోట్లు గడించే పీడీఎస్ దొంగలే పై కథాంశంలో అసలు దొంగలని పలువురు గుర్తుచేస్తున్నారు.

ఆసిఫాబాద్,మార్చి06(నినాదం):

**రెబ్బన టూ కాగజ్ నగర్....**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పై తతంగానికి ఓ మచ్చుతునకగా చెప్పవచ్చు. ఇక్కడ ఏళ్ల తరబడి ఇదేదందాలో ఆరితేరిన ఓ స్మగ్లర్ కాగజ్ నగర్ లోని ఓ మాయామిల్లర్ తో దోస్తీ కట్టాడు. నిత్యం తాను సేకరించిన వందలాది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మిల్లర్ గా చలామనీ అవుతున్న కాగజ్ నగర్ లోని సదరు ఆ స్మగ్లర్ కు పంపిస్తాడు. ఆపై ఆ మిల్లర్ వీటితోపాటు తాను సేకరించిన బియ్యం సైతం కలిపి ధాన్యం అమ్ముకున్న డిఫాల్టు మిల్లర్లకు సరఫరా చేస్తున్నాడు. ఇలా ఈ ఇద్దరు దొంగలు మంచి కమిట్మెంట్ తో దందా సాగిస్తూ సర్కారు ఖజానాను కోట్లల్లో కొల్లగొడుతున్నారు.

**రెండు రోజుల క్రితమే 150 క్వింటాళ్లు....**

కాగా ఇటీవల కాగజ్ నగర్ మిల్లులో సంబంధిత శాఖ హైదరాబాద్ అధికార బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించింది.దీంతో రెబ్బెన స్మగ్లర్ రూటు మార్చి రెండురోజుల క్రితం సుమారు 150 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ ను వేరే చోటుకు తరలించుకున్నట్లు సమాచారం. సీఎంఆర్ బకాయిల విషయంలో ఇటీవలి సీయం ఆదేశాల నేపథ్యంలో సంబంధిత అధికారులు దీన్ని ఆపాల్సి ఉండగా అలా చేయలేదనే ఆరోపణ ఉంది. ఈ పరిణామాన్ని స్థానికంగా పలువురు తప్పుపడుతున్నారు. సర్కారు నుండి జీతభత్యాలు పొంది బ్రతికే వారు అదే సర్కారు సొమ్మును కాపాడకపోవటం పట్ల సామాజికవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




# పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశం
## హాజరైన బీఆర్ఎస్ ప్రముఖులు





**నల్లబెల్లి ,మార్చి 6 (నినాదం):** నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం హన్మకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పలువురు బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులు హాజరై పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# యువకులు స్వయం ఉపాధిలో రాణించాలి
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి, మార్చి 06 (నినాదం) :** నేటి సమాజంలో యువత స్వయం ఉపాధిలో రాణించి జీవితంలో ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారంపట్టణంలోని కళ్యాణ్ నగర్ కాలనీలో నూతన కార్ డెకార్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకుని వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు, చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు కూడా క్రమంగా పెద్ద స్థాయికి చేరుకుని అనేక మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన కార్ డెకార్స్ వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన కార్ డెకార్స్ యజమాని వెంకటేష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియాజేశారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు
## 06 నుండి 15 వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు



**నల్లబెల్లి, మార్చి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గ్రామ పంచాయతీలలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ,ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ,లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మండల పంచాయతీ అధికారి పసర గౌండ రవి తెలిపారు. శుక్రవారం నల్లబెల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మార్చి 06 నుండి మార్చి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం, చెత్త నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రపరచడం, గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పేరుకుపోయిన పాత సామాగ్రిని తొలగించడం చేపట్టాలని సూచించారు. అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్ల, మార్కెట్లు, బస్టాండ్లు ఇతర ప్రభుత్వ సంస్థల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేయడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించి, చెత్త సేకరణను శాతం వందకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కంపోస్ట్ షెడ్ల నిర్వహణను క్రమబద్ధీకరించడం, పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం, ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం చేపట్టాలని పేర్కొన్నారు.
గ్రామాల్లో రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి డ్రైనేజీలలో పూడిక తీయడం, అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ సున్నం చల్లడం ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైన్ల చివర సోక్‌పిట్లు ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేయడం, వాడుకలో లేని ప్రమాదకరమైన పాత బావులు బోర్ బావులను పూడ్చివేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కువగా చెత్త ఉత్పత్తి చేసే వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులతో సమావేశాలు నిర్వహించి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఇక ప్రతి శుక్రవారం ,ఫ్రైడే -- డ్రై డే,పాటిస్తూ దోమల నివారణ చర్యలు చేపట్టాలని, చెరువులు కుంటలను శుభ్రపరచాలని, గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు.
నర్సరీ పనుల పర్యవేక్షణతో పాటు వీధి కుక్కల సర్వే నిర్వహించి వాటికి టీకాలు వేయడం సంతానోత్పత్తి నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి పీపీఈ కిట్లు పంపిణీ చేయడంతో పాటు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించాలని,సూచించారు సమావేశంలో ఏపీఎం సుధాకర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేలకుంటలో మాజీ మండల
# కాంగ్రెస్ అధ్యక్షుడి తల్లి మృతి
నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నల్లబెల్లి,మార్చి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన నల్లబెల్లి మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు తల్లి ప్రమీల మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి రేలకుంట గ్రామానికి చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇలాంటి దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రమీల మృతి పార్టీకి , గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నల్లబెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, నాయకులు పోల దాసరి శ్రీనివాస్, మాలోత్ ప్రతాప్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ప్రజా పాలన గాడి తప్పుతోంది ...

## ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా
# యువశక్తిని పట్టించుకోని ప్రభుత్వం
### కార్పొరేషన్ రుణాలు ఇచ్చి ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి
బి.ఎస్.పి మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు



**భీమదేవరపల్లి, మార్చి 6 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో పాలన చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభు త్వం ప్రజా పాలనను గాడి తప్పిస్తున్నదని బి.ఎస్.పి మండల అధ్యక్షుడు బుసుమల్ల రాజు విమర్శించారు. హుస్నాబాద్ నియోజ కవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శుక్రవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే రేవంత్ సర్కారుప్రజలను ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని యువ శక్తిని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహ రిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జాబ్ క్యాలెండర్ ప్రకటించి 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని అన్నారు. అదే విధంగా స్వయం ఉపాధి పథకాల కోసం వివిధ కార్పొ రేషన్ల ద్వారా ఇవ్వాల్సిన రుణాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ రుణాలు అందించి స్వయం ఉపాధిని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే గత ప్రభుత్వంలాగానే ప్రజల్లో వ్యతిరేకత పెరిగి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి వస్తుందని బుసుమల్ల రాజు హెచ్చరించారు.

## మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు'



**కోదాడ, మార్చి 6 (నినాదం):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంపై ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అనంతగిరి మండలం ఖానాపురం సర్పంచ్ కంటూ లాజర్ అన్నారు. గ్రామంలోని నర్సరీని పరిశీలించి మొక్కల పెంపకంపై, సంరక్షకులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో గ్రామస్తులు మొక్కలు నాటాలని కోరారు. ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్, వీరయ్య గౌడ్, వార్డు మెంబర్లు రామయ్య సైదమ్మ, శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి , బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
07 మార్చి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు**



**పాలేరు, మార్చి 06( నినాదం):** నేలకొండపల్లి భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి సీతారాములు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు . ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరఫున కుటుంబానికిఅండగాఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్, భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సును ప్రారంభించిన జాకీరుల్లా



**పాలేరు, మార్చి 06( నినాదం):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ను శుక్రవారం ఖమ్మం ఎస్ఆర్అండ్ బి జిఎన్ఆర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్లా ప్రారంభించారు. తొలుత సదస్సు కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్.ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు లో మొదటి రోజు వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. తెలంగాణ లో ఉన్న దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యెక్క ప్రాధాన్యత ను వివరించారు. ఇలాంటి- సదస్సు వలన విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి పరిశోధనల పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ పరంజ్యోతి, ప్రొఫెసర్స్ తోటకూర రమేష్. బానోత్రెడ్డి, సూర్యానారాయణ, మోహంతీ సదస్సు కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్.రమేష్, వెంకటేశ్వరరెడ్డి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సంకట హర చతుర్థికి మరకత లక్ష్మీ గణపతికి ప్రత్యేకపూజలు



**అల్వాల్, మార్చి 6 (నినాదం) :** కానాజీ గూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి సంకటహర చతుర్థి పురస్కరించుకొని స్వామివారికి సుప్రభాత సేవ, వస్త్రాలంకరణ సేవ, సువర్ణ పుష్పార్చన నిర్వహించి ,తదనంతరం లక్ష్మీ గణపతి మూల మంత్రం ,మరకత శ్రీ మహాలక్ష్మి హోమం నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి . ఆయన మాట్లాడుతూ దశమ వార్షిక బ్రహ్మోత్సవ ఉత్సవాలు ఏప్రిల్ 5 ఆదివారం నుండి 7 మంగళవారం వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వారికి మరకత గణపతి లాకెట్ ఇవ్వబడుతుందని, హోమాలలో పాల్గొన్న వారికి హోమ వస్త్రాలు, మహా ప్రసాదాలు, భోజన వసతులు కల్పించబడు బడతాయని అన్నారు. ప భక్తులు ముందుగానే గోత్రనామాలతో పేర్లు నమోదు చేసుకోవాలని భక్తులను కోరారు. ఆలయ అభివృద్ధికి తగు సహాయ సహకారాలు అందించాలని భక్తులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, మార్చి 6 (నినాదం):** మహిళా దినోత్సవం ప్రభుత్వ ఆసుపత్రి అల్వాల్ లో ఘనంగా నిర్వహించినారు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల తో జరుపుకున్నారు. డాక్టర్ శైలజ, డాక్టర్ సుజనా, ఆస్పత్రి సిబ్బందికి ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని విభాగాలలో ముందంజలో ఉన్నారని భయపడకుండా తమ హక్కులను కాపాడుకోవాలని అన్నారు, జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జయమ్మ, శారద, నరసమ్మ ఉషారాణి, మాధవి, ఆస్పత్రి సిబ్బంది స్వాతి, ప్రమీల, రేణుక, రాధిక ,సహనాజ్ ,నర్సులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**వికారాబాద్, మార్చి 6 (నినాదం ):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా ఇటీవల భాధ్యతలు తీసుకున్న దీపక్ తివారి ఐ ఏ ఎస్ ను శుక్రవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ పి ఎస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలు పంచుకున్నారు.

# సుభాస్ చంద్రబోస్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**కల్వకుర్తి, మార్చి 06 (నినాదం) :** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత అనుసరించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని గచ్చు బావి వద్ద మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం కోసం నిర్విరామంగా కృషి చేసిన గొప్ప నాయకుడని అన్నారు.దేశాన్ని ప్రేమించండి సమాజానికి సేవ చేయండి అని ప్రజలను చైతన్యం చేశారు.మీరు నాకు రక్తం ఇస్తే - నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని ప్రజల్లో దేశభక్తి భావాలని పెంపొందించారు. దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత అన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగణ్యుడని,ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్" ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధమయ్యారని తెలిపారు. ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని,దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే మిత్ర ఫౌండేషన్ సేవా కార్యక్రమాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా తమ 100 సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మిత్ర ఫౌండేషన్ రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగాలని ఫౌండేషన్ సభ్యులకు తన అభినందలు తెలియజేశారు. అనంతరం మిత్ర ఫౌండేషన్ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని శాలువాతో సన్మానించి, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి,అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత, మిత్ర ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు







**పాలేరు, మార్చి 06( నినాదం):** ఇంటర్ పరీక్షలు వ్రాసి బైక్ లపై వస్తున్న విద్యార్థులు.కారు ను డీకొట్టి.రెండు బైక్ లు డీకొన్న ఘటన లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని,అనంతనగర్-నేలకొండపల్లి గ్రామాల మధ్య మూలమలుపు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. కోర్లగూడెం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్, . ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ సెకండ్ హియర్ పరీక్ష ను,వ్రాసి బైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివాపురం గ్రామానికి చెందిన యంద్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లి కి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్ద కు రాగానే... నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారును డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విషమంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు స్పృహాకోల్పోవటంతో స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదితరులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహానం లోకి ఎక్కించి అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించారు. మానవత్వం ను చాటారు. క్షతగాత్రులను తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఆయా పంచాయతీ సర్పంచ్లు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు, బంధువులు, స్నేహితులు. కాలేజీ సహచర,విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. ఆర్తనాధాలు, రోధనలతో మారుమోగింది.

## చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**మహాదేవపూర్ మార్చి 6,(నినాదం):** గత నెలలో నాగర్ కర్నూల్ కుమ్మెర లో జరిగిన ఘటనలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం నాయకులు మాట్లాడుతూ రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన ఆ గ్రామంలోని ఎనిమిదిమందిని దోషులుగా పరిగణించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై శిక్షపడేలా చర్యలు చేపట్టాలని లేదంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన రజకులు నిరసనలు తెలుపుతూ ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు చెన్నూరు వెంకటయ్య.గుండపల్లి రాజయ్య, చెన్నూరురాజు, శివ.చంద్రగిరి నరేష్,చెన్నూరు సంతోష్, పొట్లపల్లి అంజయ్య, రవి చెన్నూరీ లక్ష్మయ్య, బోనగిరి చిన్నన్న,సదాశివ్,పైడాగుల రాజయ్య,విలాసాగర్ సారయ్య, గుడికందుల తిరుపతి.సంతోష్ గుండ్లపల్లి రాంబాబు.విలాసరం రాములు.వేములవాడ సారయ్య, పుట్టపాక శివ, సిరికొండ వినయ్ దొడ్డిపట్ల శంకర్,గుండ్లపల్లి రవి వేములవాడ సంతోష్.శ్రీరాముల శంకర్, పున్న రాజు.నస్పురి మహేశ్ నిమ్మల వెంకటేష్.గుండ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేము నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన దమ్మని శ్రావణ్ కుమార్



**కుత్బుల్లాపూర్, మార్చి 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేము నరేందర్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి డి.సి.సి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాయకత్వం నరేందర్ రెడ్డి పై ఉన్న నమ్మకానికి వారు ప్రజలకు తగిన విధంగా సేవలందించి ప్రజా సమస్యలను రాజ్యసభ వేదికగా ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసంతో రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసిన కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కి, ఏ.ఐ.సీ.సీ.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే కు, రాష్ట్ర ముఖ్య రేవంత్ రెడ్డి, టి.పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ సంజీవరెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి, మైసు గారి శ్రీనివాస్, పాలకృష్ణ, నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ కె ఏం గౌరేష్, మేడ్చల్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మన్నె రాజు లతోపాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, రషీద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేట్రాక్ విస్తరణపై బండ్లగూడ ప్రజల్లో ఆందోళన

- **పేదల ఇళ్లకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని మాజీ కార్పొరేటర్ భరోసా**



**అమీన్‌పూర్ (పఠాన్ చెరు), మార్చి 6 (నినాదం):** మండలంలోని బండ్లగూడ ప్రాంతంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ మార్గం పునరుద్ధరణ పనుల భాగంగా రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా 50 మీటర్ల పరిధిలో ఉన్న కట్టడాలను తొలగించాల్సిందిగా రైల్వే శాఖ సర్వే నిర్వహించింది. ఈ పరిణామంతో అక్కడ ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న స్థానిక ప్రజలు తమ ఇళ్లు కోల్పోతామేమోనన్న భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ మొత్తం 30 ఇళ్లలో రైల్వే మార్గం ఏర్పడకముందు నిర్మించినవి 15 ఇళ్లు, రైల్వే నిర్మాణం తర్వాత నిర్మించినవి 15 ఇళ్లు ఉన్నాయని తెలిపారు. రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా 50 మీటర్ల పరిధిలో ఉన్న తమ ఇళ్లను తొలగిస్తారన్న ఆందోళన ప్రజల్లో ఉందని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. అలాగే స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన తమ గృహాల విషయంలో భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ట్రాక్‌కు ఇరువైపులా 50 మీటర్ల పరిధిలో ఉన్న కట్టడాలను తొలగించాలన్న దక్షిణ మధ్య రైల్వే నిర్ణయంపై ప్రజలు తమ సొంత ఇళ్లు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని గౌరవ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మరియు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన అధికారిని కలిసి అభ్యర్థిస్తామని తెలిపారు. రైల్వే మార్గానికి సమీపంలో ఉన్న ఇళ్లు కోల్పోకుండా చూడాలని కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. తదుపరి బండ్లగూడలో మున్సిపల్ నిధులతో సుమారు 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కొత్త సిమెంట్ రహదారి పనులను పరిశీలించారు. పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అంతర్గత కాలువ వ్యవస్థ సక్రమంగా లేదని, ఓపెన్ కాలువగా ఉందని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖను కోరారు. అనంతరం ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని కాలువ పనులను ప్రారంభించారు.

## ట్విట్టర్ ఫిర్యాదుతో కదిలిన అధికారులు

- **అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం**



**అమీన్‌పూర్ (పఠాన్ చెరు), మార్చి 6 (నినాదం):** పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ ఉప్పొంగి రోడ్డుపైకి, ఇళ్లలోకి ప్రవహిస్తున్న సమస్యపై స్థానికులు చేసిన ఫిర్యాదుతో ఎండీఆర్ ఫౌండేషన్ స్పందించింది. ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించి వెంటనే సిబ్బందిని పంపించి డ్రైనేజీ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. దీంతో కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులకు ఉపశమనం లభించింది. అయితే ఈ సమస్య తరచూ ఎదురవుతుందని స్థానికులు వాపోతున్నారు. గతంలో డ్రైనేజీ పనులు చేపట్టేటప్పుడు స్థాయులను సరిగా పరిశీలించకపోవడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఇకపై ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. తమ సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎండీఆర్ ఫౌండేషన్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే ఎండీఆర్ ఫౌండేషన్ సేవలను వారు అభినందించారు.

## కార్యసిద్ధిని కలిగించే దైవం లక్ష్మీ గణపతి స్వామి

- **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, మార్చి 6 (నినాదం) :** జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ జయభేరి కాలనీ నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ గణపతి, కాశీ విశ్వనాథ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూర్చే దైవం వినాయకుడని, లక్ష్మీ గణపతి స్వామి కృపా కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని దేవతా మూర్తులను వేడుకున్న చుక్కల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆదిరెడ్డి రవీందర్ రెడ్డి, సభ్యులు రామ్మోహన్, నరసింహ, నరేందర్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మనోజ్ కుమార్, విశ్వనాథ శర్మ, ఆదిరెడ్డి రాజిరెడ్డి, ఓబి రాజు, గోపాల్ రెడ్డి, మల్లారెడ్డి, జి రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సదానందం, విలాస్ కుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

